మల్లాపూర్: మండల కేంద్రంలోని కస్తూర్బా లో విద్యార్థినికి ఆల్బెండజోల్ మాత్ర వేస్తున్న కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల

మల్యాల: మండల కేంద్రంలో విద్యార్థినికి ఆల్బెండజోల్ మాత్ర వేస్తున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కథలాపూర్: మండల కేంద్రంలో కస్తూర్బా విద్యార్థినికి ఆల్బెండజోల్ మాత్ర వేస్తున్న జిల్లా వైద్యాధికారి ఎండీ సమీయొద్దీన్

నులి పురుగులను నిర్మూలిద్దాం

- జిల్లా వ్యాప్తంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం
- ఆల్బెండజోల్ మాత్రలు వేసిన వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అధికారులు

మల్లాపూర్, జూన్ 20: జిల్లా వ్యాప్తంగా గురువారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం నిర్వహించారు. ఏడాది నుంచి 19 ఏళ్ల వారికి ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. కాగా, మల్లాపూర్‌లోని కస్తూర్బాలో వైద్యశాఖ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏడాది నుంచి19 ఏళ్ల వయసువారికి ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి వాహిని, జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ-1 ఆకుతోట రాజేశ్, సూపర్‌వైజర్ శ్రీనివాస్, సింగిల్‌విండో మాజీ చైర్మన్ కాటిపల్లి ఆదిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కదుర్క నర్సయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు ఏనుగు రాంరెడ్డి, మాజీ సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్, జూన్ 20: పైడిమడుగు ప్రభుత్వ పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, జిల్లా వైద్యాధికారి సమీయొద్దీన్ ప్రారంభించారు. అలాగే, మండలంలోని విద్యా సంస్థల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారి శెట్టి రాజేశ్, సహకార సంఘం అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు, ఎంపీటీసీ గడిగొప్పుల మారుతి, మండల వైద్యాధికారి సమీన తబస్సుం, వైద్య సిబ్బంది ధనుంజయ్, హరినాయక్, మురళి, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, నాయకులు సురకంటి సంజీవ రెడ్డి, గడిగొప్పుల గోపాల్, సురేందర్‌రావు, అనంతస్వామి, రాజనర్సయ్య, తుక్కారాం, తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్/కోరుట్ల/మేడిపల్లి/ పెగడపల్లి/ వెల్గటూర్/ గొల్లపల్లి/ రాయికల్/ మెట్‌పల్లి/ మెట్‌పల్లిరూరల్/ మల్యాల/ సారంగాపూర్/ కొడిమ్యాల / ఇబ్రహీంపట్నం, జూన్ 20: కథలాపూర్‌లోని కస్తూర్బాలో జిల్లా వైద్యాధికారి ఎండీ సమీయొద్దీన్, వైద్యాధికారులు సింధూజ, సురేంద్ర, హెల్త్ సూపర్‌వైజర్ నాగభూషణం, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలోని భాష్యం పాఠశాలలో విద్యార్థులకు కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, ఏఎన్ఎం బుజ్జమ్మ, ఆశ కార్యకర్త శారద, ఉపాధ్యాయులు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. మేడిపల్లి మండలంలో ఎంపీపీ దొనకంటి ఉమాదేవి, ఎంపీటీసీ మకిలి దాస్, డాక్టర్ ప్రవీణ్‌చంద్ర, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు, భారతి, దీవెన, శ్రీధర్, ఏఎన్ఎం స్వరూప, ఆశ కార్యకర్త మణెమ్మ, నాయకులు దేశవేని కృష్ణ, మేడిపల్లి ప్రవీణ్, గణేశ్ పాల్గొన్నారు. పెగడపల్లి మండలంలో ఎంపీపీ గోలి శోభ-సురేందర్ రెడ్డి, సహకార సంఘం చైర్మన్ వోరుగంటి రమణారావు, వైద్యాధికారి నరేశ్, ఎంఈవో శ్రీనివాస్, హెచ్ఎంలు లలిత, మధుసూదన్ రెడ్డి, వైద్య సిబ్బంది మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్, జయశీల, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. వెల్గటూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్, ఎంపీపీ కునమల్ల లక్ష్మి, వైద్యాధికారులు శ్రావణ్, లవకుమార్, విజయ్, ఎంపీవో జక్కుల శ్రీనివాస్, సూపర్‌వైజర్లు శ్రీనివాస్, చంద్రలీల, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గొల్లపల్లి మండలంలో ఎంపీపీ నక్క శంకరయ్య, వైద్యాధికారి నరేశ్, ప్రత్యేకాధికారి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు. రాయికల్ పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, వైద్యులు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అనురాధ, వైద్యాధికారి సతీశ్‌కుమార్, ప్రధానోపాధ్యాయుడు గట్టు రమేశ్, నర్సయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. మెట్‌పల్లి మండలంలో ఎంపీపీ మారు సాయిరెడ్డి, జగ్గసాగర్ పీహెచ్‌సీ వైద్యాధికారి అంజిత్‌రెడ్డి, ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. మెట్‌పల్లి పట్టణంలోని ఉర్దూ మీడియంలో పాఠశాలలో విద్యార్థులకు మున్సిపల్ కమిషనర్ మోహన్ ఆల్బెండజోల్ మాత్రలను వేశారు. కార్యక్రమంలో వైద్యురాలు వాణి, శానిటరీ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, సిబ్బంది ముజీబ్ పాల్గొన్నారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో వైద్యాధికారి శివకుమారి, సీహెచ్‌వో కుద్దుస్, సూపర్‌వైజర్లు సులోచన, మోహన్‌రెడ్డి, విజయలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు. కొడిమ్యాల మండలం రాంసాగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వైద్యాధికారి పరమేశ్వరి ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఎంపీటీసీ రాజశేఖర్, సీహెచ్‌వో రాజశేఖర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలో వైద్యాధికారి హరీశ్, సిబ్బంది విజయ, భాస్కర్, ఉదయ్ ప్రసాద్, కస్తూర్బా ప్రిన్సిపాల్ లలిత, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. మల్యాల జడ్పీ ఉన్నత పాఠశాల (బాలికలు)లో విద్యార్థినులకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రవళి, వైద్యులు అనూష, రాధ, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినికి ఆల్బెండజోల్ మాత్ర వేస్తున్న ఎంపీపీ శంకరయ్య

రాయికల్:పట్టణంలో చిన్నారికి ఆల్బెండజోల్ మాత్ర వేస్తున్న మున్సిపల్ చైర్మన్ హన్మాండ్లు

మెట్‌పల్లి రూరల్: మెట్లచిట్టాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థికి ఆల్బెండజోల్ మాత్ర వేస్తున్న ఎంపీపీ సాయిరెడ్డి

బీఆర్ఎస్ హయాంలో మెరుగైన వైద్య సేవలు

- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- కోరుట్ల ప్రభుత్వ దవాఖాన అభివృద్ధి కమిటీ సమావేశం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

కోరుట్ల, జూన్ 20: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ప్రభుత్వ దవాఖానల్లో పేదలకు మెరుగైన వైద్య సేవ లందినట్లు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఏరియా దవాఖానలో గురువారం నిర్వహించిన దవాఖాన అభివృద్ధి కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దవాఖానలోని డయాలసిస్, మెటర్నరీ వార్డులను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. దవాఖానలో ఖాళీగా ఉన్న స్పెషలైజేషన్ వైద్యుల నియామకం, ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో సర్కారు దవాఖానల్లో అధునాతన పరికరాలు ఏర్పాటు చేసి, ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలందించినట్లు తెలిపారు. స్వరాష్ట్రంలో ప్రభుత్వ వైద్యశాలలపై ప్రజలకు విశ్వాసం పెరిగిందన్నారు. నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్లు పేద, మధ్య తరగతి ప్రజలకు వరంలా మారాయని పేర్కొన్నారు. కోరుట్ల డయాలసిస్ సెంటర్‌లో ఇప్పటి వరకు 150 మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులకు 7500 డయాలసిస్ సెషన్స్ నిర్వహించి రూ. 3.50 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. ఒక్కో సెషన్స్‌కు ప్రభుత్వం రూ. 4 వేలు ఖర్చు చేస్తుందని పేర్కొన్నారు. దవాఖానలో నిర్మించిన వంద పడకల భవనం అన్ని వసతులతో త్వరలోనే అందుబాటులోకి తెస్తామని తెలిపారు. డయాలసిస్ సెంటర్‌కు అదనంగా 5 డయాలసిస్ మిషన్లు మంజూరు చేసిన వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు ప్రభుత్వ దవాఖానల్లో అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో దవాఖాన సూపరింటెండెంట్ సునీతారాణి, ఎంపీపీ తోట నారాయణ, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, సర్పంచుల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి గుడ్ల మనోహర్, మైనార్టీ అధ్యక్షుడు ఫహీమ్, కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ, వైద్యులు విజయలక్ష్మి, లావణ్య, వినోద్, శ్రీనివాస్, అంతియాజ్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు

మల్యాల, జూన్ 20: మల్యాల మండలం కొండగట్టులో సర్వే నంబర్ 298, 300లో 475 గజాల స్థలాన్ని ఇద్దరికి రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తులతో పాటు వారికి సహకరించిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సత్యప్రసాద్‌కు జగిత్యాలకు చెందిన కీర్తి కరుణాకర్ ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. స్థలాన్ని ఇద్దరు వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేసిన నాగల పేట ఆంజనేయులతో పాటు అతడికి సహకరించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.

ఇన్సూరెన్స్ పాలసీ కార్డులు అందజేత

రాయికల్, జూన్ 20: రాయికల్ మండల ప్రెస్ క్లబ్ (జేఏసీ) కార్యాలయంలో వర్కింగ్ జర్నలిస్టులకు వ్యక్తిగత ఇన్సూరెన్స్ పాలసీ కార్డులను గురువారం ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వాసరి రవి, కడకుంట్ల జగదీశ్వర్, సబ్ పోస్ట్‌మాస్టర్ రాజు పంపిణీ చేశారు. ప్రెస్ క్లబ్ కోశాధికారి మచ్చ శేఖర్, ఉపాధ్యక్షులు నాగిరెడ్డి రఘుపతి, సాయికుమార్, సంయుక్త కార్యదర్శి గంగాధరి సురేశ్, డాక్ సేవక్ ఉమా మహేశ్, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన జడ్పీ చైర్‌పర్సన్ దంపతులు

కలెక్టర్‌కు మొక్క అందజేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్ దంపతులు

జగిత్యాల పట్టణంలోని కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ సత్యప్రసాద్‌ను గురువారం జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. వారి వెంట జడ్పీ నీతీవో రఘువరణ్, జడ్పీ సిబ్బంది ఉన్నారు. **-జగిత్యాల, జూన్ 20**

ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

జగిత్యాల అర్బన్, జూన్ 20: జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది జిల్లా వ్యాప్తంగా గురువారం ఏడాది నుంచి 19 ఏళ్ల వారికి ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. జిల్లాలో 2,52,158 మంది ఏడాది నుంచి 19 సంవత్సరాల వయసు గల ఉండగా, 2,34,080 మందికి మాత్రలు వేసినట్లు జిల్లా వైద్యాధికారి సమీయొద్దీన్ తెలిపారు. ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమానికి సహకరించిన ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యాసంస్థల యజమానులు, స్వచ్ఛంద సంస్థలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. మాత్రలు వేసుకోని పిల్లలకు ఈ నెల 27న పంపిణీ చేస్తామని చెప్పారు.

WANTED TEACHERS
We require Teachers to teach 8th, 9th & 10th Classes **Hindi.** Attractive salary will be offer for right candidate.
Vishwa Bharathi High School
NTPC, RAMAGUNDAM
Cell: 998 998 9492

నమస్తే తెలంగాణ CLASSIFIED
EDUCATION
★రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed., B.Ed., B.P.Ed., MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. *4 నెలల్లో పరీక్షలు. 8866977112, 339.
NT-333727

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

కలెక్టర్‌కు శుభాకాంక్షల వెల్లువ

కలెక్టర్‌ను సత్కరించి శుభాకాంక్షలు తెలుపుతున్న టీఎన్జీవోస్ నాయకులు

జగిత్యాల, జూన్ 20: పట్టణంలోని కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ సత్యప్రసాద్‌కు గురువారం టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు బోగ శశిధర్, జిల్లా కార్యదర్శి మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. టీఎన్జీవోస్ నాయకులు సాహెద్ బాబు, రవీందర్, మహమూద్, రాజేందర్, రాజేశం, సుగుణాకర్, మధుకర్, సురేందర్ నాయక్, వెంకట పవన్, సునీత్ కుమార్, నర్సయ్య, సోహేల్, మమత, శైలజ, శ్రావణి, ఇంద్రజ, శివాని, పవిత్ర, రాధిక, సుధారాణి, ఉమ, శంకరమ్మ, స్వరూప, భాగ్య, నీలిమ, లత, కవిత, విజయలక్ష్మి, రమ్య, ఉద్యోగులు పాల్గొన్నారు. అలాగే, కలెక్టర్‌ను సత్యప్రసాద్‌ను జిల్లా విద్యుత్ శాఖ అధికారులు సత్యనారాయణ, గంగారాం, నగేశ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అలాగే, కలెక్టర్‌కు బీసీ సంక్షేమ సంఘం నాయకులు ముసిపట్ల లక్ష్మీనారాయణ, అలిశెట్టి ఈశ్వరయ్య, కొక్కు గంగాధర్, తిరుపురం రాంచందర్, జీకూరి శ్రీహరి, గుంటి గంగారాం, రాపర్తి రవి, రుషికేశ్, తిరుపురం శ్రవణ్ కుమార్ కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

కథలాపూర్, జూన్ 20: కలెక్టర్ సత్యప్రసాద్‌కు మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ రాంబాబును కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఆయన వెంట ఏఎంసీ మాజీ చైర్మన్ వర్ధినేని నాగేశ్వర్‌రావు ఉన్నారు.

ఆడబిడ్డల పెండ్లికి సర్కారు కానుక కల్యాణలక్ష్మి

కల్యాణలక్ష్మి చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల, జూన్ 20: ఆడబిడ్డల పెండ్లికి తెలంగాణ సర్కారు కల్యాణలక్ష్మి పథకం ద్వారా రూ. లక్షా నూటపదహార్లు కానుకగా అందజేస్తున్నదని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. మల్యాల రైతు వేదికలో 70 మంది లబ్ధిదారులకు రూ. 70,08,120 విలువైన కల్యాణలక్ష్మి చెక్కులను గురువారం ఆయన స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో కల్యాణలక్ష్మి పథకం ద్వారా రూ. 1,00,116తో పాటు తులం బంగారం సైతం అందజేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి వాణి, తహసీల్దార్ మునీందర్, ఎంపీడీవో అవునూరి స్వప్న, ఎంపీపీ రవళి, కాంగ్రెస్ నాయకులు దొంగ ఆనందరెడ్డి, దారం ఆదిరెడ్డి, వెల్మ లక్ష్మారెడ్డి, ఆగంతం వంశీ, నేరెళ్ల సతీశ్‌రెడ్డి, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, వొల్లాల మల్లేశం గౌడ్, శనిగరపు తిరుపతి, మిలటరీ శ్రీనివాస్, నక్క అనిల్, మరాఠి లక్ష్మీనారాయణ, హరినాథ్, దూడం రామంజనేయులు, రాజలింగం, లక్ష్మణ్, వొల్లపు గంగాధర్, సంత ప్రకాశ్‌రెడ్డి, మ్యాక సాయి, కట్కూరి ప్రశాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విత్తనాల కృత్రిమ కొరతకు యత్నం

మెట్‌పల్లి, జూన్20: వానకాలం పంటల సీజన్ ప్రారంభం కావడంతో కొందరు వ్యాపారులు విత్తనాల కృత్రిమ కొరతను సృష్టించేందుకు యత్నిస్తున్నారని రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, వివిధ రకాల విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. విత్తనాల వ్యాపారులపై ప్రత్యేక నిఘా పెట్టాలని, కృత్రిమ కొరతను నియంత్రించాలని, బ్లాక్ మార్కెట్‌లో విత్తనాలు, పురుగుల మందులను విక్రయించే వ్యాపారులపై ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు.

కరపత్రాల ఆవిష్కరణ

కోరుట్ల, జూన్ 20: పట్టణంలోని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ వయోవృద్ధుల వేధింపుల నివారణ అవగాహన వారోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా వృద్ధుల రక్షణ, పోషణ సంక్షేమ చట్టంపై సీనియర్ సిటీజన్లు, పెన్షనర్లకు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు. అసోసియేషన్ తరపున ముద్రించిన తల్లిదండ్రులు, వయో వృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం అవగాహన కరపత్రాలు, స్టిక్కర్లను ఆవిష్కరించారు. సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యాకూబ్, కోశాధికారి వెలుముల ప్రకాశ్‌రావు, డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి రాజ్ మోహన్, కోశాధికారి నల్ల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు సైఫొద్దీన్, సాబిద్ అలీ, గంగాధర్, గఫార్, ఆనంద్, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖానను సందర్శించిన కలెక్టర్

రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల అర్బన్, జూన్ 20: పట్టణంలోని జిల్లా ప్రధాన దవాఖానను కలెక్టర్ సత్యప్రసాద్ గురువారం సందర్శించారు. దవాఖానలోని పలు వార్డుల్లో కలియ తిరిగి వైద్యులకు పలు సూచనలు చేశారు. అందుతున్న వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. దవాఖాన ఆవరణలో చెత్తాచెదారం పడి ఉండడం, పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టాలని సూచించారు. దవాఖాన ఆవరణలోని ప్రైవేట్ జీవన్‌ధార మందుల దుకాణాన్ని తొలగించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ వరందన్, దవాఖాన సూపరింటెండెంట్ రాములు, ఆర్ఎంవో రాజేంద్రప్రసాద్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

రాయికల్, జూన్ 20: రాయికల్ మండలం ఆలూరు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు జేయూ అగ్రి సైన్సెస్ రైతు సేవా కేంద్రం ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో జేయూ అగ్రి సైన్సెస్ రైతు సేవా కేంద్రం ప్రతినిధులు సాయిరాజ్, చైతన్య, పాండు రైతు సేవా కేంద్రం నిర్వాహకులు విజయ్, అజయ్, మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ మెక్కొండ రాంరెడ్డి, రాజశేఖర్, ప్రధానోపాధ్యాయులు సతీశ్, సాయికృష్ణ, కవిత, శృతి పాల్గొన్నారు.

మల్యాల, జూన్ 20: నూకపల్లి గ్రామ శివారులోని తెలంగాణ పాఠశాల కమ్ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎంపీపీ రవళి గురువారం పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం మల్యాలలోని అంగన్‌వాడీ కేంద్రంలో హాజరు పట్టికలను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సరితాదేవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజశ్రీ, నాయకులు బత్తిని శ్రీనివాస్‌గౌడ్, కట్కూరి ప్రశాంత్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధి పనులకు మార్కింగ్

సారంగాపూర్, జూన్ 20: బీర్‌పూర్‌లోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 31 లక్షలు మంజూరయ్యాయి. అభివృద్ధి పనులకు గురువారం ఆలయ అధికారులు, ఏఈలు మార్కింగ్ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాస్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ స్తపతి వెంకటేశ్వర్లు, ఏఈ సంతోష్ రెడ్డి, ధర్మపురి ఆలయ ఏఈ ప్రతాప్, కేడీసీసీబీ డైరెక్టర్ ముప్పాల రాంచందర్ రావు, పెద్ద సంతోష్‌చార్యులు, చిన్న సంతోష్‌చార్యులు, మధుకుమార్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం

ఇబ్రహీంపట్నం, జూన్ 20: మండలంలోని వేములకుర్తి గ్రామాభివృద్ధి కమిటీ కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎడిపెల్లి గంగారెడ్డి, ఉపాధ్యక్షుడిగా గొడిసెల భూమేశ్‌గౌడ్, కోశాధికారిగా పుప్పాల నరేందర్, రైటర్‌గా రాపర్తి దేవేందర్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా అంకతి రాజన్న, ఎస్కిల శ్రీనివాస్, నూనె సంతోష్, రాధారపు లింగం, గుడ్ల రాజేందర్, పల్లి పెద్దులు, మొగిలి స్వామిదాస్, తరలి రాజ్‌కుమార్, పట్నం లక్ష్మణ్, అక్కపెల్లి గోపాల్, గాందారి శ్రీకాంత్, అల్లకుంట లస్మయ్యను ఎన్నుకున్నారు.

కొడిమ్యాల, జూన్ 20: మండలంలోని చెప్యాల గ్రామంలో గౌడ సంఘం కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జవ్వాజి వేణుగోపాల్, ఉపాధ్యక్షుడిగా కత్తి కనకయ్య, ప్రధాన కార్యదర్శిగా జవ్వాజి కోటయ్య ఎన్నికయ్యారు.

రక్తదాన శిబిరం

జగిత్యాల రూరల్, జూన్ 20: జిల్లా కేంద్రంలోని ఎస్‌బీఐ అశోక్‌నగర్ బ్రాంచ్‌లో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. 16 మంది బ్యాంక్ ఉద్యోగులు రక్తదానం చేశారు. ఆర్ఎం రవీంద్ర సింగ్, ఏజీఎస్ గురునాథ్, బ్యాంక్ చీఫ్ మేనేజర్ పరేంద్ర నాథ్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

జగిత్యాల కలెక్టరేట్, జూన్ 20: జిల్లాలో ఉపాధ్యాయ ఖాళీలను గుర్తించి అర్హులైన ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని టీఎస్ ఎస్‌టీయూ జిల్లా నాయకులు కలెక్టర్ సత్యప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఇక్కడ సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్యాంసుందర్, అంబడి భూమేశ్వర్, నాయకులు మానుపాటి బన్న, బల్ల సత్యనారాయణ తదితరులున్నారు.

వానరానికి అంత్యక్రియలు

కథలాపూర్, జూన్ 20: పెగ్గెర్ల గ్రామంలో ఓ వానరం అనారోగ్యంతో గురువారం మృతిచెందగా, స్థానిక భజరంగ్‌దళ్, వీహెచ్